పత్రికాప్రకటన                                    కాకినాడ, నవంబర్ 5, 2018.

**అందరూ ఓటరుగా నమోదు కావాలి. :- జిల్లా కలక్టరు**

స్వీప్ కార్యక్రమంలో భాగంగా అర్హులైన అందరూ ఓటర్లుగా నమోదై ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లాకలక్టరు కార్తికేయ మిశ్రా తెలిపారు. సోమవారం నాడు కాకినాడ కలక్టరేట్ లో ఓటు ఫర్ ఎ బెటర్ ఇండియా అంటే మేలైన దేశానికి ఓటు వేయండి అనే నిదానంతో ఏర్పాటు చేసిన స్వీప్ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా సోమవారం నాడు ప్రారంభించి తొలి సంతకం చేశారు. ఓటరుగా గర్విస్తున్నానని, ఓటు వేయుటకు సిద్దంగా ఉన్నానని, ప్రలోభాలకు లోబడకండ నిజాయితీగా ఓటు వేస్తాననే నినాదంను గమనించి, ఓటు వేయాలన్నారు. అలాగే మీకోసం ప్రజావాణికి వచ్చిన వికలాంగుడు ఓటరు నమోదులో సంతకం చేసారు.

**గ్రాడ్యుయేట్స్ ఓటరుగా నమోదు కావాలి :- కలక్టరు కార్తికేయ మిశ్రా.**

ఈ నెల 6వ తేదీ లోపు అక్టోబరు 2015 సంవత్సరం నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు గ్రాడ్యుయేట్స్ ఓటరు గా నమోదు చేయించుకోవాలని కలక్టరు కార్తికేయ మిశ్రా తెలిపారు. ఫారం 18ని పూర్తి చేసి కలక్టరేట్, తాహసిల్దార్, ఎంపిడిఓ, ఎంఇఓ కార్యాలయాలల్లో అందజేయాలని ఫారం 18తో పాటు రెండు ఫోటోలు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ జతచేసి అందజేయాలని కలక్టరు తెలిపారు.

**శ్రీకాకుళంవరద బాధితులకు సహకారం అందించాలిః కలక్టర్**

శ్రీకాకుళం వరద బాధితుల సహాయార్థం రాయవరం మండలం వెంటూరు గ్రామరైతులు విద్యార్థులు, అధికారులు, యువకులు సేకరించిన 90 వేల రూ.ల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి యూనిటీ ఆఫ్ వెంటూరు విలేజ్ వారు కలక్టరు కార్తికేయ మిశ్రాకు అందజేసారు. వరద బాధితుల సహాయార్థం అధికారులు, స్వఛ్చంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, ప్రజలందరూ ముందుకు వచ్చి వారి సహాయ, సహకారాలు అందించాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా కోరారు.

**జిల్లాకు కొత్తగా 32వేల రేషన్ కార్డులు మంజూరు :-** జేసి.

జిల్లాకు కొత్తగా 32 వేల రేషన్ కార్డులు మంజూరయ్యాయని జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున తెలిపారు. తహసిల్థార్లు అందరూ ఈ రేషన్ కార్డులను ఆయా మండలాల్లో గ్రామదర్శిని కార్యక్రమంలో లబ్థిదారులకు పంపిణీ చేయాలన్నారు. గ్రామ సభలు లేని గ్రామాలలో తహసిల్థార్లు గ్రామ సభలు ఏర్పాటు చేసి రేషన్ కార్డులను వెంటనే లబ్దిదారులకు పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్విఎస్ సుబ్బలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)